ఫిబ్రవరి, 2017
100 పేజీలు
₹ 30/- :: US $ 7

'రచన'కు 25.2 ఏళ్లు!

విలువున్న పత్రిక - విలువైన పత్రిక

# రచన

ఇంటింటి పత్రిక



శృంగార నాయిక : వాసవసజ్జిక : కవితార్ఘురి

దేవులపల్లి కృష్ణశాస్త్రి :: వరాభి




"మీరెలాగూ నా కథ వేస్తారు కదా... నేను కూడా డబ్బు పంపాలా?"
అవటాని ఇద్దరు ముగ్గురు కథకులు ప్రశ్నించేరు.
"అవును... అలా పంపి ప్రచురణలో భాగస్వామ్యం పొందిన వారికి మాత్రమే
ఈ సంపుటి పంపబడుతుంది. ఇది మాసపత్రిక ప్రచురణకు సంబంధం లేకుండా
విడిగా ప్రచురింపబడుతున్న పుస్తకం కావడమే అందుకు కారణం" - జవాబు.

✪ ✪ ✪

ఖచ్చితంగా ఉచితప్రతి అందుకోదగ్గ అతి కొద్దిమంది ప్రముఖుల్లో నలుగురు
ఈ సంపుటి ప్రచురణలో ఐచ్ఛికంగా తమ భాగస్వామ్యానికి కూడా నొక్కించి
ఆచరణలో పెట్టడం అన్నది మాటలు రాని సందర్భం!

✪ ✪ ✪

ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో భాగస్వామ్యం పొందడానికి
మహా ద్వారం తెరవగానే రచనాభిమానులు అమితమైన ఉత్సాహం చూపిన కారణంగా
మొదట అనుకున్న ప్రణాళికను పునః రచించుకోవాల్సి వచ్చింది.
ఆ కారణంగా అనుకున్న విధంగా ఈ సంక్రాంతికి విడుదల చేయాలన్న
ఆలోచనను విరమించుకోవడం జరిగింది. మనకు పండుగలకు కొదవలేదు గదా!

✪ ✪ ✪

పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి తయారీలో 8% పని పూర్తయింది.
ప్రతీ నెలా ఈ శాతం వివరం ప్రకటించగలము.
ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని
తయారించి రచనాభిమానులకు అందజేయడానికి
శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని మనవి!

సంపుటి : 16
సంచిక : 11
ఫిబ్రవరి : 2017

# రచన ఇంటింటి పత్రిక

297

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: అష్టవిధ నాయికలు - 2. వాసకసజ్జిక :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర)
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

సంపాదకీయం 5

కథ-కమామీషు

ప్రత్యేక రచన : 'టీ'వాలా కథ
ముళ్లపూడి వెంకట రమణ 36

'బాపు స్మరణీయం'

పేజీలు : 91 - 97
✪ వాసకసజ్జిక : దేవులపల్లి కృష్ణశాస్త్రి : పఠాభి

## సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం
- వసుంధర 11
జస్టిస్ ఫర్ సేల్ (అమ్మకానికి న్యాయం)
- బీనాదేవి 70

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 297 - నిర్వహణ : సుధామ 8
కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 7
ఫేమిలో ఆల్బమ్
- మల్లాది వెంకట కృష్ణమూర్తి 52
సాహితీ వైద్యం - వసుంధర 59
ఉత్తరరచన 88

## కథలు

గొడుగు - గంటి భానుమతి 28
అనగనగా ఒక మంచి కథ ...
రజతోత్సవ సన్మానం - డి.వి. నరసరాజు 32
ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...
మద్యభూమి నా దేశం - ఎలక్ట్రాన్ 40
అవార్డు కథ - 'కుంతి' 44
పెళ్ళికొడుకు మాయం
- దేవులపల్లి దుర్గాప్రసాద్ 65
2020 కార్పొరేట్ నర్సింగ్ హోమ్
- ద్విభాష్యం రాజేశ్వరరావు 77
కథాపీఠం కథ ... అడవి దారిన
- పాలగిరి విశ్వప్రసాద్ 81
ఆనాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక కథ • అంగట్లో బొమ్మతో...
దున్నని పంట - క్రొవ్విడి లక్ష్మన్న 91

## కార్టూన్లు

జయదేవ్ 2 : 93

వచ్చే సంచికలో కథకులు :

జొన్నలగడ్డ మార్కండేయులు : సిహెచ్. సీత : సాయిరాం ఆకుండి : సి. యమున

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

## సంపాదకీయం

**ఇండియా పోస్టు వారి కొత్త నిబంధనలు** : 'నా చందా ఎప్పుడు ముగుస్తుందో అర్థం కావడం లేదు. దయయుంచి మీరు చూసి చెపితే గుర్తుంచుకుని మీకు పైకం పంపడానికి వీలవుతుంది. అయినా మిగతా పత్రికలకు లేని నిబంధనలు మీ పత్రికకు మాత్రమే ఎందుకో తెలియడం లేదు' అంటూ ఆ మధ్య గుంతకల్లు నుంచి టి.యస్. కళాధర్‌గారు రాశారు. మేము చెబుతున్నాము కాబట్టి మీకు తెలుస్తోంది. హైదరాబాదు లోని మిగతా పత్రికల వాళ్లు ఎలా 'మేనేజ్' చేస్తున్నారో ఆ వివరాల జోలికి పోలేము. వాళ్లూ చెప్పరు. తాజాగా జనవరి సంచిక పోస్టు చేయడానికి మరో తకరారు... పోస్టలు వారు చేసుకోవాల్సిన సార్టింగ్ మేమే చేసి ఇవ్వడం చాలా ఏళ్లుగా జరుగుతూ వస్తోంది – అంటే పిన్‌కోడ్ ప్రకారం కట్టలు కట్టి ఇవ్వడం. ఆలాంటి కొన్ని వందల కట్టల బరువు ప్రతిదానికీ రాసి ఇవ్వాలన్నది సరికొత్త నిబంధన. పత్రిక బరువు ఇస్తున్నాము కదా... దానితో మొత్తం కాపీల బరువు తెలుస్తుంది కదా అంటే... అబ్బే... మాకు పై నుంచి ఆర్డర్లు... మీరివ్వకపోతే మేం చేసుకోవాలి. అది కుదరదు... అలా ఇవ్వకపోతే తీసుకోం... అని భీష్మించుకున్నారు. రెండు గంటల డిబేట్ తర్వాత పైనెల నుంచి వాళ్లు కోరినట్లు ఇస్తామంటేనే జనవరి సంచికలు తీసుకున్నారు. అయ్యా అదీ సంగతి!

**సంక్రాంతి పిడకలు** : గత నెలలో అమెజాన్ వారు పిడకలను ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టారు. పన్నెండు రు. 519/- ;



ఇరవైనాలుగు రు. 699/-. వీటికి పెట్టిన పేరు 'ప్యూర్ కౌ డంగ్ కేక్స్'. ఒక్కో కేక్ బరువు 200గ్రాములు. కౌ డంగ్ యజ్ఞాలు, హోమాలు చేయడానికి పవిత్రమైనవనీ చెప్పారు. వచ్చే ఏడు 'తాజా కౌ కేక్స్ డ్రోన్‌ల ద్వారా అందజేస్తాం. అవి అప్పుడే సంపాదించిన దంగ్‌తో తయారైనవి' అని కూడా చెబుతారేమో!... చూదాం! ఇప్పుడీ పిడకల వేట ఎందుకొచ్చిందంటే 2010 జనవరి 'రచన'లో 'పదినా- గొబ్బెమ్మా' (రచయిత : రాయవరపు ఆదినారాయణ రావు) కథలో 'ఇగొబ్బెమ్మ.కామ్'లో కొనడం ముఖ్యవిషయం. అందుకే '*రవి గాంచని చోట కవి గాంచును*' అన్న నానుడి ప్రాచుర్యంలోకి వచ్చిందేమో!

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి** : ఈ పుస్తక ప్రచురణలో భాగస్వామ్యం కోసం లభించిన స్పందన అనూహ్యం. స్పందించిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు! దీనివల్ల బాధ్యత మరింతగా పెరిగింది. వారందించిన విరాళంలో ప్రతి ఒక్క రూపాయిని ఆ సంపుటి కోసమే వినియోగించాలన్నది సంకల్పం. ఆ సంపుటి కోసం వ్యక్తిగతంగా కేటాయించిన సొమ్ము జతకూడుతుంది కూడానూ! ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ఇదివరలో వేసుకున్న ప్రణాళికను పునర్‌నిర్వచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సరికొత్త ప్రణాళిక ఆచరణలో పెట్టి రజతోత్సవ సంపుటి తయారు చేయడానికి చాలా కాలమే పడుతుంది. సినిమా పరిభాషలో 'చుట్టేయడం'లా కాకుండా చేయాలనుకున్న పనిని నియమబద్ధంగా, సంపూర్ణత్వంతో చేయాలి కదా! ఇదివరలో రోజుకు 16–18 పని గంటలు ఉండేవి. ఇప్పుడు వాటిని సగానికి సగం కుదించుకోవాల్సి వచ్చింది. కారణం గత సంచికలో తెలియ బరచడమైంది. అందువల్ల మరింత ఆలస్యం అనివార్యం!

రచనాభిమానులు ఎప్పటిలా సహనంతో సహకరించగలనే ఆశాభావంతో...

297

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# జిల్లోత్సవ సన్మానం

డి.వి. నరసరాజు



ఎవరో ప్రొద్దున్నే ఫోన్ చేశారు!

తమది హైదరాబాద్ అనీ, నాతో మాట్లాడాలనీ, ఎప్పుడు వీలవుతుందనీ, 'ఇప్పుడే వస్తే ఇంటి దగ్గర ఉంటారా?' అనీ అడిగారు

'వుంటా'నన్నాను.

'వెంటనే బయలుదేరి వస్తా'మన్నారు.

ఎవరో ప్రొడ్యూసర్లయి ఉంటారని నిశ్చయించుకున్నాను! లోపలికి వెళ్ళి నలుగురికి కాఫీలు సిద్ధం చెయమన్నాను.

పావుగంటలో – ఇంటిముందు టాక్సీ ఆగింది. టాక్సీ దిగి నలుగురు లోపలికి వచ్చారు. తమని తమే పరిచయం చేసుకున్నారు. ఒకరు శర్మ, రెండోవారు సాంబమూర్తి మూడు కృష్ణమూర్తి, నాలుగు రామమూర్తి!

"మా సమాజం పేరు వినే ఉంటారు. 'శాశ్వత సన్మాన సమాజం'' అన్నాడు శర్మ.

అయితే ప్రొడ్యూసర్లు కాదన్నమాట! నా మొఖంలో కాంతి తగ్గింది. కొంపదీసి చందాకి వచ్చి ఉంటారు.

కేవలం సన్మానాల కోసమే పెట్టబడిన శాశ్వత సమాజ మట వారిది.

రాజకీయ, సాంస్కృతిక కళారంగాలలో అమూల్యమైన సేవ చేసిన వారికి సన్మానాలు చేయడమే వారి సమాజం ప్రధానోద్దేశమట! ఆ సమాజానికి వీరు అధ్యక్ష, కార్యదర్శు లట!

వారి లెటర్‌హెడ్ చేతికిచ్చి చూడమన్నారు.

పాతిక ముప్పయి పేర్లున్నయ్! గౌరవాధ్యక్షులు, అధ్య క్షులు, సలహాదార్లు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధి కారి, కమిటీ సభ్యులు వగైరా!

అందరూ ప్రముఖులే!... మంత్రులూ, జడ్జీలు, ఫిలిం ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు, రచయితలు, రచయిత్రులు వగైరా.

వారి సమాజం ఇదివరలో చేసిన సన్మానాల తాలుకు ఫోటోల 'ఆల్బం' చేతికిచ్చారు.

తీసి చూశాను!

అబ్బో!... చాలా పెద్ద పెద్ద వారికే సన్మానాలు చేశారు. ప్రతి సన్మానంలోనూ మంత్రులూ, జడ్జీలు, పురప్రముఖులు పాల్గొన్నారు!

ఆ ఫోటోలు చూస్తున్నంతసేపూ చందా ఎంత ఇవ్వవలసి ఉంటుందా అని లోలోపల పీకుతూనే ఉంది.

"ఇంతకూ ఇప్పుడు ఎవరికి చేయబోతున్నారు సన్మా నం?" అని అడిగేశాను.

"మీకే!" అన్నారు శర్మ!

ముందు గుండె గతుక్కుమంది! వెంటనే ఒళ్లు పులకరిం చింది. వాళ్ల ముఖాలలోకి చూశాను. కళాభిమానం, కళాసేవ వాళ్ల ముఖంలో కొట్టవచ్చినట్టు కనబడింది.

పొంగుతున్న సంతోషాన్ని పొంగనివ్వకుండా ఆపి, "నా కెందుకండీ సన్మానం? నేనేం చేశాను గనక" అన్నాను.

అప్పుడు నా ముఖంలో ఎక్స్‌ప్రెషన్ ఎలా ఉందో!

"అదేమన్నమాట! మీరు సినీ రంగానికి ఎంత సేవ చేశారు? మాకు తెలియదా? మిమ్మల్ని సన్మానించేది మీ కోసం గాదు, మా కోసం... తెలుగు కళ కోసం" అన్నారు శర్మ!

"వుండండి, ఒక్క నిముషం" అని లోనికి వెళ్లాను.

"ఒట్టి కాఫీ కాదు. నాలుగు పెసరట్లు గూడ వెయ్య"మని ఆర్డరిచ్చి వచ్చాను.

"మీరు సినీ రంగంలో ప్రవేశించి ఈ సెప్టెంబర్ 16కు సరిగ్గా పాతికేళ్లు! కదండీ?" అన్నారు శర్మ!

ఆశ్చర్యంతో, "అవునండీ" అన్నాను!

"అందుకే మీ సినీ జీవిత రజితోత్సవం సందర్భంగా మిమ్మల్ని సన్మానించదలిచాం" అన్నాడు సాంబమూర్తి.

వెంటనే కృష్ణమూర్తి అందుకున్నాడు.

"మీరు 1951లో వాహినీ సంస్థలో ప్రవేశించారు. మీ మొదటి చిత్రం 'పెద్ద మనుషులు'. దానికి ఆ ఏడు ఉత్తమ చిత్రంగా రజత పతకం కేంద్ర ప్రభుత్వం బహూకరించింది. మీ రెండో చిత్రం 'దొంగరాముడు'. అది అన్నపూర్ణావారి మొదటి చిత్రం. ఇప్పటికి మీరు దాదాపు 60 చిత్రాలకు రచన చేశారు"

నేను నిర్ఘాంతపోయి, నిశ్చేష్టుడనైనాను.

"నా సంగతి నా కంటె మీకే ఎక్కువ తెలుసండి" – అన్నాను, ఆయన విజ్ఞానాన్ని మెచ్చుకుంటూ!

"మీ సంగతే కాదండి! కళారంగంలో ప్రముఖులను గురించి రెసెర్చి చేసి రికార్డులు తయారుచేస్తాం" అన్నాడు గర్వంగా శర్మ!

వాళ్ల కళాభిరుచికి, కార్యదక్షతకు ముగ్ధుడనైనాను.

ఈసారి రామమూర్తి అందుకొన్నాడు.

"మీరు సినిమాలకి రాకముందు నాటకాలు వ్రాసేవారు. మీ నాటకాలకు నాటక కళా పరిషత్తు పోటీలలో బహుమ తులు వచ్చాయి. మీకు బి.ఎ.,లో తెలుగులో ఫస్ట్ క్లాసు వచ్చింది. మద్రాసు యూనివర్సిటీవారి బంగారు పతకం బహూకరించబడింది"

అబ్బ! ఎంత పరిశోధన చేశారు వీళ్ళు!...

అసలు వీళ్ళకి సన్మానం చేయాలి!

"అంతర్జాతీయ కథల పోటీలో మీ కథకి రెండో బహు మతి వచ్చింది కదూ!" అన్నాడు సాంబమూర్తి.

ఇబ్బందిలో పడ్డాను.

"అది నాకు కాదండి... పాలగుమ్మి పద్మరాజుగారికి" అన్నాను.

"ఓహో" అని కాస్త సర్దుకున్నాడు సాంబమూర్తి!

*(మిగతా పత్రికలో చదవండి)*




## ఈ నెల ప్రత్యేక రచన



'రాజకీయ బేతాళ పంచవింశతిక' పుస్తకం మొదటి పేజీలో...

ఈ కథలలో సెక్సప్పీలు
కమామీషు ఆట్టే లేదు
ఎదరంతా ఎడారి. అందువల్ల
విసుగెత్తినపుడు ఈ పేజీ కొచ్చి –
చూసి – ఆపైన కావాలంటే
మీ దగ్గరున్న రొమాన్సు కథలుగాని
'డాష్ సెన్సారు – సూత్రాల'నుగాని
చదివి, మళ్లీ ఈ పుస్తకం
చదువుట కొనసాగించ ప్రార్థన!

---

1961-62లో 'ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక'లో బాపు బొమ్మలతో ప్రచురితమైన 'రాజకీయ బేతాళ పంచ వింశతిక' లోని పాతిక కథలలో ఇది ఇరవై రెండవది.

ఈ కథ 'యువ' మాస పత్రిక (డిసెంబరు, 1972)లో చంద్ర బొమ్మతో మరల ప్రచురింపబడింది.

ఆ పాతిక కథలలోని రాజకీయ దౌష్ట్యాలు ఈనాటికీ సజీవంగా ఉండడం విశేషం... మన దురదృష్టం!

ముఖ్యంగా ఈ 'టీ వాలా కథ'లో రాజకీయ నాయకులకు మర్యాదలెందుకు చేయబడతాయో ముళ్లపూడివారు చెప్పిన తీరు శ్లాఘనీయం!!







"**ఒ**కూళ్ళో రోటీవాలా, బేటీవాలా అని ఇద్దరు శత్రువు లుండేవారు, ఇద్దరూ ఎప్పుడూ అడ్డవైన వాటికీ పోటీ పడేవారు. ఎదరున్న పదవి గొప్పదా కాదా అన్న ప్రశ్న కాదు. అది ఎదరవాడి క్కావాలా వద్దా అనే. వాడిక్కావా లంటే వీడికీ అదే కావాలి. ఈ వరుస నుండేది.

ఓసారి మునిసిపలెలక్షనుకి పోటీ పడ్డారిద్దరూ. ఇలాటలాటి పోటీ కాదు. వచ్చేది పది రూపాయలైనా నూర్రూపాయలు తగలేసేటంతగా సాగింది ప్రచారం. పెద్దెలక్షన్‌లకి జేసినంత హడావుడి చేశారు. రోటీవాలా కిటికీలంత పోస్టర్లేయిస్తున్నాడని తెలిసి, బేటీవాలా దోర బంధాలంత యేయించాడు. ఆపై ఇతగాడు గోడలంత రాయించాడు. దరిమీలాను సైజులు చాలక, రోటీవాలా పోస్టర్లో మొదటక్షరం మీద 'బే' అన్న దంటించి అన్నీ సొంతం జేయించాడు బేటీవాలా. రాత్రికి రాత్రి రోటీ వాలా బయల్దేరి, మళ్ళీ అన్నిటి మీదా 'రో' అన్న అక్షరం అంటించాడు.

తెల్లారేసరికి ఇద్దరికిద్దరూ ఒకర్నొకరు జూసి నవ్వుకో బోయి కెవ్వుమన్నాడు.

పోస్టర్ల మీద 'రో' లేదు 'బే' లేదు.

తెల్ల కాగితాలంటించున్నాయి.

'టీవాలా' గోదాలో కొచ్చాడంటే వొచ్చాడన్నారు.

నామీద ఓడితే నువ్వోడాలిదప్ప, ఆడోడితే నాకేం గొప్ప అంటూ ఇద్దరికిద్దరూ టీవాలా మీదకి దండెత్తి పాట పాడారు.

చివరికి టీవాలా గోదాలోంచి తప్పుకొని బేటీవాలాతో కలిశాడు.

*(మిగతా పత్రికలో చదవండి)*

# మద్యభూమి నా దేశం

"దేవదానవులు సాగరమథనం చేసినప్పుడు ఆవిర్భవించిన లక్ష్మిని విష్ణువు వరించాడు. అమాయక శివుడు చంద్రుణ్ణి శిరసున ధరించి, భరించాడు. కాలకూటవిషాన్ని మింగి కంఠమధ్యంలో నిలువరించాడు. కల్పవృక్షాన్నీ, కామధేనువునీ దేవతలు సంగ్రహించి, అది చాలక అమృతాన్ని మోహినీ రూపంలో ఉన్న విష్ణుమాయచేత పానం చేశారు. మృత్యువుకు దూరులైన దేవతలు అమరులయ్యారు. యిది రాక్షసులకు జరిగిన తీరని అన్యాయం కాదంటారా?" – రామకృష్ణ అన్నాడు, అరపెగ్గున్న రమ్ గ్లాసులో ఐస్ ముక్కలు వేసుకొంటూ.

"భోలాశంకరుడికీ అన్యాయమే జరిగింది! సరే... యిక అసలు సంగతేమిటంటే సురాపానంచేసి అమరులైన సురులు ఆకాశ రాజ్యాలేలుతోంటే, సురాపానం చేసి ఆకాశపుటంచులు తాకాలని భూవాసులు చేసే ప్రయత్నాలను వ్యసనంగా ఎందుకు పరిగణిస్తారు?" అన్నాడు రవీందర్ జిన్ గ్లాసుని పెదాలకు తాకిస్తూ.

"దేవతలు ఒక్క పెగ్గుతో అమరులైపోయారు. మనకి వేల రాత్రులు వారికొక రాత్రి. అలాగే మనకి వేల పెగ్గులు వారికొక పెగ్గు మాత్రమే! వదులుకోలేని ఏ అలవాటైనా వ్యసనం కిందే లెక్క" అన్నాడు రామకృష్ణ.

"బాబూ! మీరిద్దరూ ఓసారి ఆగండి! అమృతం సాగర మథనంలోంచి పుట్టింది. నిజమే! దానికి అబ్ధిజ అనే పేరుతో సహా మరో పద్దెనిమిది పర్యాయ పదాలున్నాయి. అంటే మొత్తం యిరవై నామాలు. వీటిలో 'సుర' అనే పదం ఎక్కాడా లేదు. సుధ అనే పదం ఉంది. సుధాపానంచేసే ఆ 'సురలకు' (గమనించండి, 'సురులు' కాదు) మరణం లేదు. అది మత్తు కలిగించదు. కానీ మరణ భయంలేని మదాన్ని కలిగిస్తుంది. అందుకనే దేవతలనేకమైన అకృత్యాలకి పాలుబడ్డారు. యిక పోతే రాక్షసుల్లో చాలామంది ఘోరమైన తపస్సులు చేసి చిరాయువును సంపాదించారనుకొన్నా, త్రిమూర్తులు యిచ్చిన వరాల్లో మెలికలుండడం మూలాన చివరికి అసువులు పోగొట్టుకొన్నారు. శివుడే కాదు, రాక్షసులూ అమాయకులే!" అన్నాడు బాలకృష్ణ.

"స్వర్గంలోని, పాతాళలోకంలోని దేవ, దానవుల సంగతి వదిలి భూలోకవాసుల సురాపానం గురించి చెప్పు మరి!" అన్నాడు రవీందర్.

"సరే భూలోకానికి వస్తే మత్తు కలిగించే 'ఆది' పానం 'కల్లు'. దీనికీ మొత్తం పదిహేను నామాలున్నాయి. 'తాళగర్భము' వ్యుత్పత్తిని సూచిస్తుంది. 'తప్పునీళ్ళు' గుణాన్ని సూచిస్తుంది. 'సుర' ఆకర్షణీయంగా వినబడ్తుంది. పదిహేనూ కాకపోయినా యివి తెలుసుకోదగ్గ పదాలు. మానవుడి మేథస్సు పెరగడంతో నాగరికత పెరిగింది. అన్నపానీయాలలో మద్యం కూడా చోటుచేసుకొంది. మద్యమనే పదం కల్లుకి పర్యాయపదాల్లో లేదు. మద్యానికి మొత్తం అరవై పేర్లున్నాయి! 'మదిర' అనే పేరు కాస్త కవితాత్మకంగా ఉంటుంది... మగువతో జోడిస్తే శృంగారాత్మకంగా ఉంటుంది. మద్యం మౌలికంగా పక్వరసం. వివిధ ప్రక్రియలతో ఫలాల నుండీ, ధాన్యాల నుండీ తయారుచేయబడినది. బ్రాందీ, విస్కీ, రమ్, వోడ్కా, జిన్, వైన్, షాంపేన్, బీర్ – యిత్యాది ఈ మద్యం కోవలోకి వస్తాయి. యూరోప్ దేశాల్నుంచి ఈ మద్యాల తయారీకి హక్కుల్ని కొనుక్కొని 'భారత్ తయారీ విదేశీ మద్య'మని ఓ విశేషణ పూర్వపదకర్మధారయ సమాస పదాన్ని సృష్టించుకొన్నాం. కొత్త వంటల్లాగే వీటినీ వివిధ నిష్పత్తులలో కలబోసి మద్యమిశ్రమాల్ని(కాక్‌టైల్స్) తయారు చేస్తారు. పాకప్రవీణులని చెఫ్‌లన్నట్టుగానే, మద్యమిశ్రమకారుల్ని బార్టెండర్లని పిలుస్తారు. ప్రభుత్వం నిస్సిగ్గుగా మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్నా, యింకా ఎందుకో దూరదర్శన్ వాహినులు ఈ మద్యమిశ్రమాల తయారీని

ఎలక్ట్రాన్

## నెల నెలా ఓ కథకి
## వెయ్యినూటపదహార్లు బహుమతి!

'రచన' (ఫిబ్రవరి, 2017)లో ప్రచురింపబడిన 'మధ్యభూమి నా దేశం' (రచయిత : ఎలక్ట్రాన్) కథ ఈ బహుమతిని పొందిందని తెలియజేయడా నికి సంతోషిస్తున్నాము.

బహుమతి మొత్తం రచయితకు చెక్కు ద్వారా పంపడమైనది. – సం॥

**బహుమతి ప్రదాత :**
**కె. మురళి సుందర్ (బెర్హాంపూర్)**

గురించి ప్రస్తుతానికి ప్రసారాలు ప్రారంభించలేదు!

"యికపోతే కల్లు తాగేవాడికీ, మద్యం తాగేవాడికీ వాటి ఖరీదురీత్యా స్థాయీ బేధముంటుంది. కానైతే రెండూ మత్తు కలిగిస్తాయి. మత్తుతోబాటు ధైర్యాన్నీ కలిగిస్తాయి. మనసు లోని మాటల్ని వెలికి దీస్తాయి. కష్టాల్ని మరిచిపోవచ్చన్న భ్రమనీ కలిగిస్తాయి. గంజాయి ఆకుల నుంచి తయారయ్యే అనేకానేకమైన మాదకద్రవ్యాలకి అంతర్జాతీయంగా చాలా వాడుక ఉంది. కోట్ల రూపాయల ముఠా వ్యాపారం... గొంతుకలు తెగే దందా... బతుకులు నాశనమయ్యే అల వాటు. కందిగింజంత గుళికతో, చిటికెడు పొడితో, ఒక చిన్న ఊపిరితో పీల్చే మాదక వాయువుతో భావనా ప్రపం చంలో, ఊహాలోకాల్లో తేలిపోతూ తమ్ము తాము మరిచి పోయే అచేతనావస్థలోకి జారిపోవొచ్చు. మాదక ద్రవ్యాలకి బానిసైపోతే తిరుగుదారి పట్టడం చాలా చాలా కష్టం. వ్యభి చారమూ, జూదమూ, మద్యమూ, మాదక ద్రవ్యాలూ – యివన్నీ వ్యసనాలకి ఆయువుపట్లు. అసలు వీటివైపు దృష్టి సారించకూడదు" – బాలకృష్ణ ముగించాడు వారిద్దరివైపూ తీక్షణంగా చూస్తూ.

"ఉరుము ఉరిమి ఉరిమి మంగలం మీద పడ్డట్టు, అతి పరిమితంగా పెగ్గులు తీసుకొనే మా మీద నీ వాగ్బాస్త్రాన్ని వదిలావు!" అన్నాడు రామకృష్ణ.

"అసలీవిషయాన్ని మొదలుపెట్టిందెవరు? అమృతానికీ, సురకీ సంబంధంలేదని చిన్న వివరణ యిస్తే మరిన్ని వివరా లడిగిందీ మీరే!" అన్నాడు బాలకృష్ణ చిన్నగా నవ్వుతూ.

"కడుపులో ఉన్నది బయటకు కక్కాలన్నా, మనసులో ఉన్నమాట చెప్పుకోవాలన్నా, ఉన్న వాస్తవాల్ని గురించి చెప్పుకోవాలన్నా మందొక మార్గమైనప్పుడు, వారానికోసారి ఈ బాతాఖనీ మందిరంలో ఒక పెగ్గు లాగిస్తే కొంపేమీ మునగదు!" అన్నాడు రవీందర్.

"మీలాంటివాళ్లే మన ప్రభుత్వాల్ని పోషిస్తున్నారు! రాయి తీల ప్రభుత్వాలు ఆదాయం కోసం మద్యాన్ని ఏరులుగా పారిస్తున్నాయి. ఈ ఆదాయం జీతాలతోసహా చిల్లరమల్లర ప్రణాళికల కోసం వినియోగింపబడ్తోంది. కాని ఓ కిలో మీటరు రోడ్డు కోసం ప్రపంచ ఋణాల వైపు రాష్ట్రాలు ఎదురు చూస్తున్నాయి. 'ఈ సంవత్సరం నాలుగు వేల కోట్ల రూపాయల ఋణం తీసుకురాగలిగాం, వచ్చే సంవత్సరం మరో వెయ్యి కోట్ల అదనపు ఋణం తీసుకురాగలుగుతాం' అని నాయకపాలకులు గర్వంగా చెప్పుకొంటున్నారు. 'అప్పు చేసి పప్పుకూడు!' అన్న మనవారి ఆర్యోక్తిలో ఏమాత్రమూ అతిశయోక్తి లేదు. ఋణగ్రస్థమైన ఆర్థిక వికాసంతో ఎంత కాలమని పరుగులు తీయగలుగుతాం?" అన్నాడు బాలకృష్ణ.

"విసుర్లొద్దు! వారానికొక్కసారే కదా? అదీ రెండంటే రెండు వేలు కణుపులు!... మరోసంగతి విను. ఈ మందు మజా యింటి గుమ్మం ఎక్కగానే 'హుష్ కాకి!'... యింటా విడ వంటిమీద చెయ్యి కూడా వెయ్యనివ్వదు! తాగి పాము కున్నదేమీ లేదు!"

"అలాంటప్పుడు ఎందుకు తాగడం? ఈ చిన్ని అలవాటు వ్యసనంగా మారితే కుటుంబంలోనూ, సమాజంలోనూ నువ్వు చాలా ఉపద్రవాల్ని ఎదురుకోవాల్సి వస్తుంది"

"నేను నన్ను నా స్వాధీనంలో ఉంచుకోగలను! యిప్ప టికి రెండు సంవత్సరాలుగా వారానికొక్కమారే! రెండు కణుపులే! చూస్తూనే ఉన్నావుగా?"

"ఈ సమాఖ్య మందిరంలో నువ్వు హెూదా కోసం మందేస్తున్నావేతప్ప మరొందుకు కాదు! అయితే వారానికొక్క మారే అయినా, ఈ ఒక్క రోజు కోసం నువ్వు వారమంతా ఎదురు చూస్తున్నావా లేదా?"

"నువ్వన్నమాట నిజమేననుకో..."

"అంటే యిదీ ఒకరకమైన వ్యసనమే కదా? ఎందుకంత క్షోభ పడ్డం? యిక్కడ కాక, మరెక్కడైనా, ఎవరైనా ఏదో

(మిగతా పత్రికలో చదవండి)

# ఉత్తరం రచన

మన 'రచన రజతోత్సవ సంపుటి' సందర్భంగా మా దగ్గర నుంచి ఒక చిన్న (రు.5,116/-) కానుక!

ప్లీజ్ యాక్సెప్ట్.

మీ దగ్గర నుంచి వచ్చే విశేష సంపుటి కోసం ఎదురు చూస్తున్నాం.

– *డి. సత్యవతి : డి.ఎస్.ఆర్. మూర్తి (ముంబయ్)*

'రచన'కి రజతోత్సవ శుభాకాంక్షలు!

'విహంగ వీక్షణ సంపుటి' కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది పాఠకులలో నేనూ ఒకడిని. మొదటి సంచిక నుండే 'రచన' పాఠకుడిని. యిరవై సంవత్సరాలుగా చందా దారుణ్ణి. ముప్పైఆరు సంచికలకు ఒకసారి చందా కట్టడం అలవాటు.

మొదట్లో చిన్న రచయితనంటూ బిడియపడుతుంటే – 'రచయితల్లో చిన్నా పెద్దా తారతమ్యాలు ఉండవు. వాళ్ళు చేసే రచనలనుబట్టి వారు మంచి రచనలు చేసేవారా? కాదా? అన్నది నిర్ధారణ అవుతుం'దని చెప్పి నన్ను ప్రోత్స హించి, నా చిన్న చిన్న రచనలు కొన్ని ప్రచురించి నాపై నాకు నమ్మకాన్ని కలిగించిన పత్రిక 'రచన'. అటువంటి 'రచన' ప్రచురిస్తున్న 'విహంగ వీక్షణ సంపుటి' కోసం నేనూ ఒక ఉడుత నవుతూ రూ.1,116/-కు చెక్కు జతచేస్తున్నాను. అభినందనలతో...

– *కోనే నాగ వెంకట ఆంజనేయులు (విశాఖపట్టణం)*

*(రచయితల గురించి మా అభిప్రాయంలో ఇప్పటికీ ఏ మార్పూ లేదు. కథల పోటీలలో సైతం మా కొలబద్ద అదే! అందుకే చాలా పోటీలలో ప్రసిద్ధులు పాల్గొన్నా బహుమ తులు, రచనలనుబట్టి, ఔత్సాహికులనే వరిస్తున్నాయి. అందుకు తాజా ఉదా హరణ ఇటీవలే నిర్వహించిన 'వినోద కథల' పోటీ! – సం॥)*

డిసెంబరు సంచికలో మల్లాది వారి కథలకు చేసిన చిన్న చిత్రాలు బాగున్నాయి. క్రొ. లక్ష్మన్నగారి కథకు పేజీ పైగా చిత్రం వేశారు. ఏ కథకైనా అర పేజీ దాటని చిత్రాలు సరిపోతాయన్నది నా అభిప్రాయం. పోతే ముద్రణలో పేజీ లను సరిపెట్టు కోటానికి పెద్ద చిత్రాలు వేస్తే... నాకు తెలి యదు.

– *పి. నిర్మల (ముంబయ్)*

*(కథను బట్టి చిత్రకారులు గీతరచన చేస్తుంటారు. మల్లాది చిన్న కథలకు బాలిగారు తగినట్లుగా కేప్షన్‌తో చిన్న చిన్న బొమ్మలు వేసిచ్చేరు. వాటిని పేజీ నిండుగా వేస్తే ఎబ్బెట్టుగా ఉంటాయి. క్రొవ్విడి లక్ష్మన్నగారి సీరియల్‌కి గోపీగారు డబుల్ స్ప్రెడ్ బొమ్మ వేశారు. దాన్ని చిన్నదిగా వేస్తే 70 ఎమ్.ఎమ్. సినిమాని టివిలో చూసినట్లుంటుంది. చిత్ర కారులు వేసిన బొమ్మలకు తగు న్యాయం చేయడమే మా లక్ష్యం! అంతేగానీ ముద్రణకు సరిపడే విధంగా పేజీలు సర్దడానికి బొమ్మలను కంగాళీగా వేయాల్సిన పని లేదు. అందుకు వేరే మార్గాలున్నాయి. –సం॥)*

'రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' సంక్రాంతికి కాక ఉగాదికి మాకు అందినా దాన్ని మీరు అందంగా మలుస్తారు ... నో ప్రాబ్లెమ్! వైరల్ ఫీవర్ బారి నుంచి బయటపడి కోలుకుంటున్నాను అని రాశారు. ఆరోగ్యానికి ప్రథమ ప్రాముఖ్యత ఇవ్వండి.

ఉద్యోగం వచ్చాక అయిదేళ్ళపాటు వెలిగించి ఒదిలాను కాబట్టి సలహా ఇచ్చే అర్హత ఉంది అని ఎన్నిసార్లు అనుకున్నా ముఖాముఖీ చెప్పటానికి ఎందుకో సంశయించాను... ఇప్పుడు చెబుతున్నాను... పొగ మానరాదా?

– *కామరాజుగడ్డ ప్రకాష్ (హైదరాబాద్)*

*(విషయం సవ్యరీతిలో అర్థం చేసుకున్నందుకు సంతోషం!... ఉగాదికి కాకపోయినా మనకు పండుగలకు కొదవలేదుగదా ... చూదాం! ఉద్యోగంలో చేరిన పన్నెండేళ్లకి వెలిగించడం ప్రప్రథమంగా మొదలు పెట్టేను... గత ముప్పయ్ ఐదేళ్లుగా పొగవల్ల ఏ ఇబ్బందీ లేదు!... ఇంకా మహా అయితే మరో ఐదు పదేళ్లు... దాని కోసం ఎందుకు తాపత్రయపడడం?... అయినా వైరల్‌కి కారణం పొగ కాదుగదా! పోగా... మందు, పొగ, కాఫీ, టీ, వక్కపొడి లాంటి వాటి జోలికి పోనేపోని మిత్రులెందరో అర్థాయుష్కులైనారు. అలాంటి సందర్భాలలో మనందరం తప్పక కర్మ సిద్ధాంతాన్ని ఆశ్రయిస్తుంటాం. అదీ జీవన వైచిత్రి! కర్మ సిద్ధాంతాన్ని నమ్మని వారికి ఏ ఇబ్బందీ లేదుగదా! – సం॥)*

ఈ ఉత్తరంతో పాటు రు.1,1116/-కి *గానూ* చెక్ పంపు తున్నాను. *దయచేసి* 'రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని పంపవలసినదిగా కోరుతున్నాను. నేను రెండు సంవత్సరములుగా 'రచన' మాసపత్రిక చదువుతున్నాను. ఈ పత్రికను ఎంతగా యిష్టపడుతున్నానంటే... ప్రతీ నెల మొదటి వారం నా మెయిల్ బాక్స్‌ని కనీసం నాలుగుసార్లు అయినా చెక్ చేస్తూ ఉండటం అలవాటు అయిపోయింది.

జనవరి 2017 సంచికలో పాత సంచికల (మీ దగ్గర

మిగిలి వున్నవి) వివరాలు ప్రచురించలేదు. 'రచన' పాత సంచికలు కూడా చదవాలని కుతూహలంగా ఉంది. ఆ వివరాలు ఫిబ్రవరి సంచికలో ప్రచురించ ప్రార్ధన.

– దశక సత్యనారాయణమూర్తి (ముంబయ్)

*(మీ అభిమానానికి ఆనందం! స్థలాభావం కారణంగా ఆ వివరాలు ప్రచురించలేదు. ఈ సంచికలోని 51, 90 పేజీల లోని ప్రకటన ప్రకారం మీకు కావాల్సిన 'రచన'ల కోసం రాయగలరు. – సం॥)*

రజతోత్సవం జరుపుకుంటున్న 'రచన'కి, ఆ బృహత్య జ్ఞాన్ని నిర్వహించిన సోమయాజిగారికి శతాధిక వందనాలు ... అభివందనాలు! ఆలస్యానికి క్షమించమని కోరుతూ...

– ఐ. జానకీదేవి (హైదరాబాదు)

*(రు. 10,116/–కి చెక్ పంపుతూ ఇలా కోరడం మీ సంస్కారం! 'రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' వెలువ రించడంలో జాప్యం అనివార్యమౌతోంది. కానీ ఉన్నంతలో అనుకుంటున్న విధంగా బాగా రావాలంటే తప్పదు మరి! – సం॥)*

మిత్రులు, ఆత్మీయులు, సాహితీవేత్త, 'రచనా'భిమాను లకు కెప్టెన్, 'రచన' శాయిగారికి...

సహస్ర సాహితీ 'వంద'నములు. ఈ రజతోత్సవ సంచిక ... క్షమించాలి. రజతోత్సవ సంవత్సర సంచిక... శతవర్ష సంచికగా వర్ధిల్లాలనీ, విరాజిల్లాలని, సాహితీప్రియులకు... సాహిత్య సౌరభాలు విరా(ర)జి(జ)ల్లాలని నా ఆశ... ఆకాంక్ష. 'రచన' పాఠకులలో ఆది నుంచీ నేను కూడా ఒక సాహిత్యాభిమానిగా, పాలుపంచుకోవడం, 'రచన' పట్ల ఆసక్తి పెంచుకోవడం... తద్వారా అడపాతడపా నా యొక్క రచనలు కూడా 'రచన'లో చోటు చేసుకోవడం... శాయిగారి పట్ల అభిమానం పెంచుకోవడం... ఇవన్నీ గత పాతికేళ్లలో ప్రహసనాలు.

శాయిగారూ! బహుశా 1993, 94లలో అనుకుంటా... నేనప్పుడు సీతమ్మధారలో (విశాఖపట్నంలో అన్నమాట)గల ఆంధ్రా బ్యాంకు జోనల్ ఆఫీసులో పనిచేస్తూ ఉండేవాడిని. ఆ సమయంలో అక్కయ్యపాలెంలోగల 'రచన' ఆఫీసుకు ఎన్నోమార్లు తరచుగా వచ్చేవాడిని... మీతో ఎన్నో మధుర సాయంత్రాలు గడిపాను. అప్పటి నుంచీ 'రచన' నా జీవితంలో ఒక భాగమైపోయింది. ఉత్తమ సాహిత్య విలు వలుగల పత్రికగా, అప్పట్లో 'రచన'ను 'భారతి'తో పోల్చే వారు.

దరిమిలా విశాఖపట్నం నుంచి మీరు హైదరాబాదు మారినా, పత్రిక ప్రచురణ ఆపలేదు. హైదరాబాదు నుంచి కొనసాగించారు. 'రచన'లో ప్రత్యేకమైనవి ఏమిటంటే ముఖ్యంగా చెప్పుకోవాల్సింది – ముఖచిత్ర అలంకరణ... తరువాత కథల, రచనల ఎంపిక. ఇన్ని సంవత్సరాలుగా, ఎన్నో ఆటుపోట్లు తట్టుకుంటూ ఒక పత్రిక ప్రచురణ కొనసాగించడమన్నది అసిధారావ్రతమే! అంటువంటి కత్తి సాములో విజయం సాధించి, ఎందరో అభిమానులను సంపాదించుకున్న శ్రీ శాయిగారు అభినందనీయులు.

ఈ మహాయజ్ఞంలో... రజతోత్సవ సంరంభంలో... క్రతువులో నా పాత్ర 'చిన్న సమిధ' మాత్రమే! ఉడుతా భక్తిగా ఈ మహాయజ్ఞ నిర్వహణలో పాలు పంచుకోవడం కోసం, నా వంతు చిరుకానుకగా వెయ్యినూట పదహార్లు సమర్పించుకుంటున్నాను. స్వీకరించి, నన్నానందింప చేయ గలరు.

వీలయితే... 'మన పత్రిక', 'మన రచన' తిరిగి మార్కెట్లో బుక్ స్టాళ్లలో లభించే ఏర్పాటు చేయగలరేమో పునరాలోచిం చండి. రజతోత్సవ సంవత్సర కానుకగా... 'రచన' విజ యంగా భావించొచ్చా... అటువంటి అవకాశం దొరికితే సాహిత్యాభిమానులెపుడూ చందాదారులే! అందులో రచనాభి మానులు మరీను. అయినా బుక్‌స్టాళ్లల్లో మిగిలిన పుస్తకా లతో బాటు, 'రచన' కూడా కనిపిస్తోంటే... తారాతోర ణంలో 'చంద్రుడి'లా ప్రకాశిస్తుందనడంలో సందేహం లేదు. అన్నట్లు నా సభ్యత్వ నెం. 3287. మరచిపోకండేం!

అనేక శుభాభివందనములతో... శుభాకాంక్షలతో...
'రచన – రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'కి...
ఎదురు చూపులతో... మీ

– పోడూరి శ్రీనివాసరావు (హైదరాబాదు)

*(మీరు 'ముత్యాల ముగ్గు' సినిమా ఎన్నిసార్లు చూసేరో నాకైతే తెలీదుగానీ, మీ ఉత్తరం చదవడం మొదలెట్టగానే బాపు రమణలు సృష్టించిన మాటల్లేని రెండు పాత్రలు తమ నైపుణ్య విశ్వరూపం చూపించడంతో చెవులు దిబ్బళ్లెత్తి పోయేయి. ఈ మధ్య ఎవరితోనైనా మాట్లాడుతూంటే మాటలు సరిగా వినబడ్డం లేదు. వారు కారణం అడిగితే మీ ఉత్తరం చూపిస్తు న్నాను. అందుకే మీ ఉత్తరం యధాతథంగా వేస్తున్నాను. ఇలాంటి ఉత్తరాలు కొన్ని వందలు అందేయి ఈ పాతికేళ్లలో ... వాటినలా కట్టకట్టి ఉంచేను. 'భారతి'తో పోలిక గురించి 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'లో ముచ్చ టించుకుందాం. 'రచన' మార్కెట్‌లో మొదటి పది రోజులు మాత్రమే లభ్యం. మీరన్నట్లు అలా తారాతోరణంలా వ్రేలా డుతూ కనబడితే అమ్మకాలు సరిగా లేనట్టే! – సం॥)*

✪

# 'రచన' రజతోత్సవం సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 12 (సాదా + ప్రత్యేక) సంచికలు రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2017 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన పక్షం రోజులలో 12 సంచికలూ రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి మనుగడలో లేదు.

మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన'

పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :

1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044

# త్వరలో ప్రారంభమయ్యే సరికొత్త సీరియల్

## డింకనేష్

ఇథియోపియా అతి పురాతన కాలం నుంచి నాగరికతతో విలసిల్లిన దేశాలలో ఒకటి.
మొదటి మానవుడు 'అదల్తూ' అక్కడే రూపుదిద్దుకున్నాడని శాస్త్రజ్ఞులు అంటున్నారు.
ఆ దేశంలోనే అతి ప్రాచీనమైన పూర్వ మానవ స్త్రీ కంకాళం దొరికింది.
దానికి ఇంగ్లీష్‌లో 'లూసి' అన్న పేరు ప్రచారంలో ఉన్నా, ఇథియోపియనులు మాత్రం దానికి తమ భాష అయిన అమారిక్‌లో 'డింకనేష్' (సుందరి) అని పేరు పెట్టి ప్రేమగా పిలుచుకుంటారు.
దేశం ఎప్పుడూ, సంపన్న దేశం కాకపోయినా, రెండవ ప్రపంచ యుద్ధానంతరం,
క్షామాల వలన, రాజకీయ అనిశ్చితి వలన, అమెరికా బీఫ్ లాబీ కుతంత్రం వలన,
ఎరిటియా, సోమాలియాలతో యుద్ధాల వలన అతి పేద దేశంగా మారింది.
పెళ్ళికాని ఆడపిల్ల సంపాదనా వస్తువు అయింది. ఆ తరువాత....????

వివరంగా వివరించేది

**కవన శర్మ**

## పాత 'రచన'లు పొందే విధానం

**చా**లాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు.

ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం స్టాకు వివరాలు :

| నెం. | వివరాలు | సంచికలు | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 23. | జనవరి '08 - డిసెంబర్ '08 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 24. | మార్చి '09 - డిసెంబర్ '09 (విడి సంచికలు) | 10 | రు. 250/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 25. | జనవరి '10 - డిసెంబర్ '10 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 26. | జనవరి '11 - డిసెంబర్ '11 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 27. | జనవరి '12 - డిసెంబర్ '12 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 28. | జనవరి '13 - డిసెంబర్ '13 (విడి సంచికలు) | 12 | రు. 305/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 29. | జనవరి '14 - డిసెంబర్ '14 (విడి సంచికలు) | 13 | రు. 390/- | 1800గ్రా | రు.74/- | రు. 17/- |
| 30. | జనవరి '15 - డిసెంబర్ '15 (విడి సంచికలు) | 17 | రు. 510/- | 1850గ్రా | రు.92/- | రు. 17/- |

.పాత సంచికలు కావలిసిన వారు వాటి ఖరీదును మనిఆర్డరు/మల్టి-సిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ **(**టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన' పేయబుల్ ఎట్ హైదరాబాద్ **)** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిస్టర్ పోస్టు ద్వారా పంపగలము.

ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

**ముఖ్య గమనిక :** మీకు కావలసిన సెట్‌లను 'రచన' తాజా సంచికలో ప్రచురింపబడిన జాబితా నుండే ఎంపిక చేసుకోవాలి. పాత సంచికలలోని జాబితాలలో నుండి ఎంపిక చేసుకోకూడదు.

# శృంగారనాయికలు

అష్టవిధ నాయికల వర్గీకరణ మొట్టమొదట భరతముని (2వ శతాబ్దం-బిసి నుండి 2వ శతాబ్దం-ఎడి) సంస్కృతంలో రచించిన 'నాట్యశాస్త్రం'లో పేర్కొనబడినది. ఈ వర్గీకరణ వివరాలు తర్వాత రచనలైన 'దశరూపకం' (10వ శతాబ్దం), 'సాహిత్య దర్పణం' (14వ శతాబ్దం) మరియు ఇతర కామశాస్త్ర గ్రంథాలలో తెలిపాయి. కేశవదాసు హిందీలో రచించిన 'రసికప్రియ' (16వ శతాబ్దం)లో కూడా అష్టనాయికలను విశదీకరించిరి.

అష్టవిధ నాయికలు భారతీయ చిత్రకళ, సాహిత్యం, శిల్పకళ మరియు శాస్త్రీయ నృత్య సాంప్రదాయాలలో తెలుపబడ్డాయి.

మధ్యయుగపు చిత్రకళాఖండాలైన 'రాగమాల' చిత్రాలు అష్టవిధ నాయికలను ప్రముఖంగా చిత్రించాయి.

భారతీయ సాహిత్యంలో జయదేవుడు 12వ శతాబ్దంలో రచించిన 'గీతగోవిదం'లోను మరియు వైష్ణవి కవి 'వనమాలి' రచనలలో రాధ వివిధ నాయికల భూమిక పోషించ, నాయకుడిగా శ్రీ కృష్ణుడు కీర్తించబడ్డాడు.

## 2. వాసకసజ్జిక

'సర్వమునలంకరించుకుని ప్రియుని రాకకై ఎదురుచూసే నాయిక'

వాసకసజ్జిక సుదీర్ఘ దూరప్రయాణం నుండి తిరిగి వచ్చే ప్రియుని కోసం నిరీక్షిస్తుంది.

చిత్రకళలో ఈమెను పడకగదిలో పద్మాలు మరియు పూలదండలతో ఉన్నట్లు చూపిస్తారు.

ఈమె అందగా తయారై ప్రియుని రాక కోసం, తద్వారా లభించే ఆనందాల కోసం నిరీక్షిస్తుంది.

ఈమె అందాన్ని రతీదేవితో పోలుస్తారు.

వాసవసజ్జిక శిల్పం ఖజురహోలోని లక్ష్మణ దేవాలయంలోను మరియు జాతీయ సంగ్రహాలయాలలోను కనిపిస్తాయి.



## 2. వాసకసజ్జిక

పవళింపు గదిలోన, పగడంపు కోళ్ల చ
　　ప్పరపు మంచముపైన పాన్పుపైన
వలిపంపు జిలుగు దుప్పటివేసి, కస్తూరి
　　జవ్వాది కలిపిన గంధసార,
మగరువత్తులు, మేలి అత్తరుల్, పచ్చ క
　　ప్పురపు వీడియము పళ్లెరముననిడి
ద్వారాన తోరణాల్ కూరిచి, ముంగిట
　　వన్నె వన్నెల రంగవల్లులుంచి

తానమాడి, పుప్పొళ్ల నెమ్మేన నలది
నెరుల సిగనల్లి, నుదుట చెందిరపు బొట్టు
కనుల కాటుక అలతి నగవులు మెరయ
విభుని కొరకు వాసకసజ్జ వేచియుండు.

– దేవులపల్లి కృష్ణశాస్త్రి

# శృంగారనాయికలు

**శృం**గారంలో నాయకీ నాయకులను, వాళ్ల వాళ్ల లక్షణాలనుబట్టి పండితులు కొన్ని రకాలుగా విభజించారు.

ఈ సిద్ధాంతీకరణంలో శృంగార నాయకులు – 'అనుకూలుడు, దక్షిణుడు, ధృష్టుడు, శఠుడు' అని నాలుగు రకాలు మాత్రమే!

శృంగార నాయికలు మాత్రం 'అభిసారిక, వియోగిని, వాసకసజ్జిక, విప్రలబ్ధ, ఖండిత, ప్రోషితభర్తృక, కలహాంతరిత, స్వాధీనపతిక' అని ఎనిమిది రకాలు!!!

1967లో ఈ శృంగార నాయికల్ని శ్రీ పఠాభి కవిత్వీకరించగా, శ్రీ బాపు చిత్రరచన చేశేరు – 'సుధ' మాస పత్రిక ముఖచిత్రాల కోసం.

## 2. వాసకసజ్జిక

*'ప్రియుడు పడకకు వచ్చునని తెలిసి, తనను, సింగారించుకొని వేచియుండు నాయిక'*

పఠాభి

ఈరేయి తన పజ్జ
నిక్కముగను ప్రియుడు వచ్చు
నటంచు మదిని, డజ్జ
సలిపి కనుల బూసి కాటుక
రవిక విడచి, జిగిని శాటిక
కట్టి తలుపు మాటి మాటిక
చూచుచు, పువు దండ గ్రుచ్చు
కామిని, వాసక సజ్జ
నిక్క ముగను ప్రియుడు వచ్చు
నంచు దలచి, ఈరేయి తన సజ్జ

లక్షారుణము హజ్జ
సురభిళమగు యిక్షు కంఠి
శరీరమంత అజ్జ!

మకర ధ్వజ చారు లేఖల
కరణి చనుల గంధ రేఖల
కవును చుట్టు కనకమేఖల
గలిగి మిగుల రగులుచుండి
రూపని వాసకసజ్జ
సురభిళమగు యిక్షు కంధి
శరీరమ్ము, లాక్షారుణము హజ్జ.



సుధ సుచిత్రమాస పత్రిక
సెప్టెంబరు, 1967

జాజ్వల్యముగ సజ్జ
సలిపి, పడమిటింటి యందు
నమర్చి పువులసెజ్జ
ప్రక్కనుంచి చందనమ్మును
ఘుమఘుమ మను
మృగమదమ్మును

ప్రియుని నిరీక్షిస్తు, నిందు
జిన్ముఖి వాసకసజ్జ
భోగ మందిరమ్ము నందు
వేచియుండి శయ్యాగత ససజ్జ

సర్వాంగమ్ముల లజ్జ
మాయబోలి ఛాయబోలి
మనోజ్ఞముగ విజ్జ –
తళతళమను పసిడి గాజులు
చుక్కలట్లు సన్నజాజులు
కబరి శర్వరిని విరాజిలు
పువుల పడక పయినవ్రాలి
యున్నది వాసక సజ్జ
మాయబోలి ఛాయబోలి
అందగింప సర్వాంగముల లజ్జ

'కౌముది' వెబ్ మాసపత్రిక

మరియు

'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

# కథల పోటీ - 2017

బహుమతులు: *పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500 /-*

*అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000 /-*

రచయిత/త్రులకి సూచనలు

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **కౌముది.నెట్** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2017 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతికి ఎంపిక కాని కథలలో కొన్నింటిని సాధారణ ప్రచురణకు తీసుకోవడం జరుగుతుంది.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలో క్రమంగా, రచన మాసపత్రికలో వీలువెంబడి ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 5, 2017 ఫలితాల ప్రకటన: మే 1, 2017**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:** **రచన మాసపత్రిక**
**1-9-286/2/P విద్యానగర్ , హైదరాబాదు 500 044**

లేదా

**కౌముది, 4251 ఎస్క్యుడో కోర్ట్, డబ్లిన్ - 94568, యు.ఎస్.ఎ**

ఇ-మెయిల్: ఎడిటర్ @ కౌముది.నెట్ (కె ఒ యు ఎం యు డి ఐ . నెట్)

సూచన: ఇ -మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యద్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020

DATE OF PUBLICATION : 27-01-2017 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month




సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక(1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం నాలుగు వందల పేజీలలో చూపించబూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలుంటాయి – ఆ నేపథ్య వివరణతో.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి. అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ! శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

ఈ సంపుటి మామూలు పత్రికగా కాకుండా ప్రత్యేకంగా పుస్తక రూపంలో 'మంచి కాగితం'తో వెలువడుతుంది. ఇప్పటి ఉజ్జాయింపు అంచనా ప్రకారం ఈ సంపుటి 1/4 డెమి సైజులో 400 వందల పేజీలకు తగ్గదనుకుంటున్నాము.

ఖర్చు మూడు లక్షల పైమాటే!

'రచన'ను ఇన్నేళ్లుగా అక్కున చేర్చుకుని నిలబెట్టిన వారు రచనాభిమానులైన పాఠకులేనన్నది నిర్వివాదాంశం! అందుకే వారిని కూడా తప్పకుండా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం కలిగింది. ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్నాము.

1, 5, 10, 15, 20 సంఖ్యలలో ఒకదానిని నూటపదహారు రూపాయలకు ముందు చేర్చి ఈ క్రతువులో భాగస్వామ్యం పొందవచ్చును. రచనాభిమానులు పెద్ద మనసుతో వితరణ చూపి ఈ సంపుటిని సొంతం చేసుకోగలరనే ఆశాభావం! ఆ విధంగా ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో రచనాభిమానులు సైతం పాలు పంచుకోవచ్చును.

మీరందించబోయే పౌష్టికాహారం శ్రీహేవిళంబి ఉగాది నాటికి అందితే చాలు!

విదేశాల్లో ఉన్న రచనాభిమానులకు వారి ఇండియా చిరునామాకి మాత్రమే ఈ సంపుటి పంపగలము.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' విడుదల తేదీ ప్రకటన కొరకు వేచి చూడగలరు.

పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మావంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా
ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో
భాగస్వామ్యం కోసం మీరు పంపదలచిన విరాళాలు మల్టిసిటీ చెక్/
డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా 'ఎమ్/ఎస్. రచన' పేరిట పంపగలరు.